మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 5 | ఆగస్టు | 2023 | పేజీలు : 7

వంటా వార్పుతో నిరసన తెలిపిన

## గ్రామపంచాయితీ కార్మికులు



2లో

# మేయర్ గారూ...

# మా బాధ తీర్చరా...?



- నడి రోడ్డుపై విద్యుత్ స్తంభాలు
- ప్రమాదకరంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్
- కరీంనగర్ మేయర్ ఇంటి సమీపంలోనే ఈ దుస్థితి

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్): స్మార్ట్ సిటీ పథకం కింద నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నాం.. రాష్ట్రంలోనే కరీంనగర్‌ను రెండవ అతి పెద్ద నగరంగా ఆవిష్కరిస్తున్నామంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇస్తున్న ప్రకటనలు ఆచరణంలో మాత్రం కానరావడం లేదు. నగరంలో నిర్వహిస్తోన్న పనుల్లో నిర్లక్ష్యం, పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే నగర వ్యాప్తంగా చేపడుతోన్న వివిధ అభివృద్ధి పనుల పట్ల విపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు

మిగతా 2లో..



2లో



## చట్టానికి లోబడి ఆసుపత్రులు నిర్వహించాలి

కలెక్టర్ బి. గోపి

స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- ఆర్జీ-3,ఏపిఏ జీఎంలు



## అడ్డదిడ్డంగా సాగుతోన్న స్మార్ట్ సిటీ పనులపై

# బిజెపి నాయకులు నోరు మెదపరా..?

### బిజెపి కార్పొరేటర్లు కేంద్ర ప్రతినిధికి ఫిర్యాదు ఎందుకు చేయలేదు..?

### ఎంపికి చిత్తశుద్ధి ఉంటే సమీక్ష నిర్వహించాలి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః నగరంలో అడ్డదిడ్డంగా సాగుతోన్న స్మార్ట్ సిటీ పనులపై బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులు నోరెందుకు మెద పడం లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. పనుల నిర్వహణను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర ప్రతినిధి వద్ద లోపభూయిష్టంగా సాగుతోన్న పనుల గురించి బిజెపికి చెందిన కార్పొరేటర్లు ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపి బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే స్మార్ట్ సిటీ పనులపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం టవర్ సర్కిల్ ప్రాంతంలో స్మార్ట్ సిటీ పనుల నాణ్యత లోపం పై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్ కుమార్ కేంద్ర స్మార్ట్ సిటీ అధికారుల దష్టికి ఎందుకు తీసుకెళ్ళలేదన్నారు. బిఆర్ఎస్‌కు బి టీమ్ కాబట్టేనా అని ఆయనప్రశ్నించారు. స్మార్ట్ సిటీ పనులు నాణ్యత లోపంతో అశాస్త్రీయంగా జరుగుతున్నాయని ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ క్షేత్ర స్థాయికి వెళ్లి పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. వాటిని నిరూపించేందుకు తామిప్పుడు ఆధారాలతో సిద్దంగా ఉన్నామన్నారు. ఓవైపు పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నా, కేంద్ర స్మార్ట్ సిటీ ప్రతినిధి మాత్రం పనుల నిర్వహణ పట్ల కితాబునివ్వడం ఆశ్చ ర్యంగా ఉందని వ్యాఖ్యానించారు. బిజెపి కార్పొరేటర్లు ఎలాంటి ఫిర్యాదు నివ్వకపోవడం, పనుల నిర్వహణను సమర్ధించినట్లేనా..? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా టవర్ సర్కిల్ వద్ద దెబ్బ తిన్న పుట్ పాత్, విద్యా నగర్ లో కొన్ని ఇండ్ల మటుకు రోడ్డు వెడల్పు తగ్గించి పుట్ పాత్ వేయకుండా వదిలేసిన ఫోటోలు, ఎన్టీఆర్ ఆటోనగర్ లో మురికి కాలువకు అడ్డంగా డంప్ యార్డ్ వెళ్ళే రోడ్డు వేసిన ఫోటోలు నరేందర్ రెడ్డి ప్రదర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దన్న సింగ్,ఎండి చాంద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిలకర రమేష్,మామిడి సత్యనారాయణ రెడ్డి,కంకణాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వంటా వార్పుతో నిరసన తెలిపిన గ్రామపంచాయితీ కార్మికులు



చిగురుమామిడి, ఆగస్టు 4 (మనం న్యూస్)ః తమ సమస్యల పరిష్కారం కోసం గత 30 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని పేర్కొంటూ శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది వంటా వార్పు కార్యక్రమంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటలు నిర్వహించి, సామూహిక భోజ నాలు చేసిన కార్మికులు, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిం చారు. అనంతరం కార్మికులంతా కలిసి మానవహారంగా ఏర్పడి, బతు కమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, మండల కార్యదర్శి నగెల్లి లక్ష్మారెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ ముద్రకొల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చిట్టుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు వేల్పుల రాములు, గ్రామపంచాయితీ సిబ్బంది సంఘం జిల్లా అధ్యక్షులు మారెళ్ల రాజేష్, కారోబార్లు సత్యనారాయణ, అనురాధ, పర్శరాములు, సాంబయ్య, రాజు, సిబ్బంది లక్ష్మి, మల్లేశం, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి ఆసుపత్రులు నిర్వహించాలి



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (మనం న్యూస్)ః జిల్లాలో నిర్వహిస్తోన్న ప్రైవేటు ఆసుపత్రులన్నీ చట్టానికి లోబడి నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులన్ని హాస్పిటల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ లో సూచించిన మేరకు అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను, ఫైర్ నిబంధనలు , హస్పిటల్ ద్వారా వెలువడే బయోమెడికల్ వెస్టేజి సూచించిన మేరకు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, ఎసి ఎల్ బి ప్రపుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి,జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, ఐ ఎం ఎ సెక్రటరి రాంకిషన్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### ఆర్జీ-3,ఏపిఏ జీఎంలు



రామగిరి,ఆగస్టు 04 మనం న్యూస్ ః స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేయాలని,అందుకోసం కావలసిన చర్యలను చేపట్టాలని ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు,ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆగస్టు 15వ , తారీఖు అన్ని గనులలో, డిపార్ట్మెంట్ లలో ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన (ఎగురవేసిన) తరువాత జీఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అందరు పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,వేడుకలకు హాజరయ్యేవారికి తగిన సౌకర్యాలను సమకూర్చాలని,అందుకు కావాలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు జీఎం లు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం ఆర్జీ-3 జి.రఘుపతి,ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ఏరియా సర్వే అధికారి జైనులాబద్దీన్,డిజియం ఐ ఈ కె.చం ద్రశేఖర్, ఫారెస్ట్ డిజియం బి.కర్ణ,సివిల్ డీజీఎం పద్మరాజు ,డీవైపీఎం ఎం.రవీందర్‌రెడ్డి,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య,ఫైనాన్స్ మేనేజర్ జీ.శ్రావణ్‌కుమార్,డీవై పీఎం లు కే.మారుతి,జీ.శ్రీహరి,హరీష్,సీనియర్ పి వో మురళి,సంక్షేమ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మేయర్ గారూ..

# మా బాధ తీర్చరా..?

మొదటి పేజీ తరువాయి..

చేస్తున్నప్పటికీ జరిగిన లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు మాత్రం కానరావడం లేదన్న అపవాదును నగర పాలక సంస్థ ఎదుర్కొంటోంది. స్వయానా నగర మేయర్ సునీల్ రావు ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న రోడ్డు పరిస్థితే దీనికి అద్దం పడుతోంది. మేయర్ ఇంటి సమీపంలోని రోడ్డు పరిస్థితి చూస్తే, పనుల నిర్వహణ సందర్భంగా ప్రదర్శించిన నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి చూస్తే దశాబ్దాల కాలం క్రితం రోడ్డు నిర్మించినట్లుగా కనిపిస్తోంది. రోడ్డు మధ్యలో నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా పరిణమించిన అండర్ గ్రౌండ్ డ్రేనేజీ ఛాంబర్‌లు దర్శనమిస్తున్నాయి. నడి రోడ్డులో ఉన్న విద్యుత్ స్థంభాలతో పాటు వాటికి సమీపంలోనే అండర్ గ్రౌండ్ డ్రేనేజీ పూర్తిగా కుంగిపోయి పలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కనీసం ముప్పయి ఫీట్లయినా లేని రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభంతో పాటు దాని పక్కనే పాత స్తంభాన్ని ఉంచడంతో ఆ ప్రాంతం నుంచి వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయి. రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కుంగి పోయి ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్రవాహన దారులు దీని బారిన పడి గాయాల పాలైన ఘటనలు చోటుచేసుకుం టున్నాయి. ఇప్పటికైనా మేయర్ స్పందించి ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాన్ని రోడ్డు మధ్యలోనుంచి తొలగింపజేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్‌లను సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా

మెట్‌పల్లి, ఆగస్టు 4 ( మనం న్యూస్ ): అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం టిపిసిసి ప్రతినిధి సుజిత్ రావు నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అర్హులైన సుమారు 180 మందికి ఇళ్ల స్థలాలను ఇప్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో 180 మంది విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇప్పించడం గొప్ప విషయమన్నారు. అయితే ఇదే తరహాలో కోరుట్ల నియోజకవర్గంలో సైతం అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు పత్రికా రంగంలో ఎనలేని సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది జర్నలిస్టులకు సైతం సొంత ఇల్లు లేవని, వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టును గుర్తించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వమే వారికి ఇంటి నిర్మాణాలను ఉచితంగా చేపట్టి ఇవ్వాలని కోరారు.



ఈ సమావేశంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ యూత్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరే రాజకుమార్,గని సింగ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

తిమ్మాపూర్, ఆగస్టు 4( మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం 'నేషనల్ బోన్ అండ్ జాయింట్ డే' సందర్భంగా రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ప్రజల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, సి.పి.ఆర్ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనర్సింహారెడ్డి మాట్లాడుతూ ఫార్మసిస్టుగా విద్యార్థులు సి.పి.ఆర్ ప్రాముఖ్య తను, దాని అవశ్యకతను క్లుప్తంగా తెలుసు కొని ఉండాలని, గుండె జబ్బులకు గురైన వారికి ప్రాథమిక చికిత్స చేసి హాస్పిటల్‌కు పంపించాలని తెలిపారు. రెనె హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ సి.పి.ఆర్ గురించి అవగాహన చేసుకుని ప్రతి ఒక్కరు కూడా మరొకరికి ట్రైనింగ్ ఇస్తూ వారి ప్రాణాలు కాపాడుటానికి తోడ్పడాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ దీక్షిత్ బొజ్జ, డా. యుగేందర్ నర్రా, డా. అప్పారావు, కో-ఆర్డినేటర్స్ హెచ్.ఓ.డి కె.రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదుర్తి ధనంజయ్ తో పాటు ఫార్మ్.డి, బి.ఫార్మ్ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొ న్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన చల్మెడ లక్ష్మీనర్సింహారావు



వేములవాడ, ఆగస్ట్ 4, (మనం న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు మరిమడ్ల గ్రామంలో దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చలిమెడ లక్ష్మీ నరసింహారావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వలన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా కల్పించారు. మూలవాగు ఆనుకొని వున్న నష్టపోయిన రైతులకు భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్ రావు,కొనారావు పెట్ ,కొలనూరు, ఫ్యాక్స్ చైర్మన్లు బండ నరసయ్య యాదవ్,సంకినేని రాంమోహన్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుంపేట రాజేశం,సింగల్ విండో డైరెక్టర్ పారేళ్ళ రాజు,యూత్ అధ్యక్షులు ముష్ణం జీవన్ గౌడ్,నాయకులు గంగసాని రమణారెడ్డి,కొల శ్రీనివాస్,జింక శ్రీనివాస్,సింగం నారాయణ,గుంటి నాగరాజు,మహంకాలి శంకర్,పెద్ద చెంద్రం,మ్యాకల శంకర్, బొల్లం దేవయ్య, డీలర్ నరసయ్య ,రైతులు పాల్గొన్నారు.



## జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్): స్థానిక జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటే నా జన్మ హక్కు అనే నినాదాన్ని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు చేసుకుంటూ సంతోషంగా పిల్లలు తమ ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకున్నారు. ప్రతి విద్యార్థికి ఓటు ప్రాముఖ్యతను తెలియజేసేలా పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయ బృందం ఓటింగ్‌లో పాలుపంచుకున్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలని యాజమాన్యం సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు మహిపాల్ , వరప్రసాద్ , హరికృష్ణ , సంతోష్ రెడ్డి , రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, ఆగస్టు 4 (మనం న్యూస్): కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నూతన వ్యవసాయ మార్కెట్లో రైతులు, వ్యాపారస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరిపారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ అభిమానులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# అక్కున చేర్చుకున్న కరీంనగర్‌ను నాలుగు ముక్కలు చేసిన ఘనత కెసిఆర్‌దే

## ఉల్లంపల్లిని సిద్దిపేట జిల్లాలో విలీనం చేయవద్దు

### ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల్

చిగురుమామిడి, ఆగస్టు 4 (మనం న్యూస్): కెసిఆర్‌ను అక్కున చేర్చుకుని ఘన విజయాన్ని అందించి ఉద్యమ సమయంలోనూ వెన్నుదన్నుగా నిలిచిన కరీంనగర్ జిల్లాను నాలుగు ముక్కలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ విమర్శించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చరిత్ర కలిగిన హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి మండలాలను చరిత్ర లేని సిద్దిపేట జిల్లాలో కలపడం బాధాకరమన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాలు చేసి ఒక ప్రాంతాన్ని మూడు జిల్లాలకు వర్తింపజేయడం కెసిఆర్‌కే చెల్లిందన్నారు.



ప్రస్తుతం జిల్లాలోని చిగురుమామిడి మండలంలో ఉన్న ఉల్లంపల్లి గ్రామాన్ని సిద్దిపేట జిల్లాలో విలీనం చేయటం సరికాదన్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి మనోభావాలకు దగ్గరగా ప్రభుత్వం ఉండాలని సూచించారు. ప్రజలు హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి మండలాలను కరీంనగర్ జిల్లాలో విలీనం చేసేంతవరకు పోరాటాలు చేయవలసిన తరుణం ఆసన్నమైందన్నారు. అనంతరం గత 30 రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించిన ఆయన ప్రభుత్వం మొండి వైఖరిని దుయ్యబట్టారు. ఎండ, వానలకోర్చి చెత్తాచెదారాలను తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. కంపు కొడుతున్న డ్రైనేజీలను శుభ్రపరుస్తూ వారి ఆరోగ్యం క్షీణించినప్పటికీ ప్రజలకు ఆరోగ్యాన్ని పంచుతూ కష్టించి పనిచేసే కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామపంచాయతీ కార్మికుల వినతి పత్రాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో బోయినపల్లి చంద్రయ్య, రామ్ రెడ్డి, రామ్మూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మార్పు

## జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

వేములవాడ, ఆగస్ట్ 4 (మనం న్యూస్): పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మార్పు చెందాయని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలంలోని మల్కపెట్ గ్రామంలో పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాల కంటె బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు. తండలలో ప్రజలు స్వయం పాలన చేసుకోవాలని తండలను గ్రామ పంచాయితీలుగా మన కెసిఆర్ మార్చారు. తండాలు గ్రామ పంచాయితీలుగా మారిన తర్వాత చాలా అభివృద్ధి చెందుతున్నాయి. కొనరావుపేట మండలంలో సుమారుగా 5 కోట్ల జడ్పీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నయన్నారు. ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబరాక్ ద్వారా ఒక లక్ష రూపాయలను అందివ్వడం జరుగుతుందన్నారు. కెసిఆర్ కిట్, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కాళేశ్వరంప్రాజెక్ట్ ద్వారా పంట పొలాలకు సాగు నీరు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, 24 గంటల కరెంటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత డయాలసిస్ కేంద్రాలు, మహిళల రక్షణ కొరకు షి టీమ్స్, పల్లె ప్రగతి, హరితహారం, అన్ని పాఠశాలలలో, కళాశాలలోనీ విద్యార్థులకు



సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అన్ని గ్రామాల్లో వైకుంఠ దామాలు, డంప్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ లు, మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ, యాదవ సోదరులకు ఉచిత గొర్రెల పంపిణీ, రజకులకు మోడ్రన్ దోభి ఘాటులు ఇంకా చెప్పుకుంటూ పోతే మన కెసిఆర్ తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకాలు ఎన్నో ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సర్పంచ్ అరే లత మహేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహాధర్నాను విజయవంతం చేయాలి

శంకరపట్నం, ఆగస్టు 4 (మనం న్యూస్)ః అన్ని కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న మహా పడావ్ కార్మిక మహాధర్నాను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టనున్న కార్మిక మహాధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం పట్టణంలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. రైతంగానికి కనీసం మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వ రంగ స్థలాలను ప్రైవేటు పరం చేయకూడదని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల ఓబీసీ కార్యదర్శి తాడవేణి రవి, కార్యదర్శి జానపద దేవయ్య, నాయకులు మేకల రవి, దొమ్మేటి వెంకటస్వామి, కొమురయ్య, తిరుపతి, సదానందం, బిక్షపతి, అనిల్, బొజ్జ శ్రీనివాస్, సత్యం, మల్లేష్, ఖాజా, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7వ తేదీని బిసిల దినోత్సవంగా జరుపుకోవాలి

## తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్



కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః బిందేశ్వర్ ప్రసాద్ మండల్ సిఫారసు మేరకు బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఆయన చేసిన సిఫారసులు ఆగస్టు 7న ఆమోదం పొందిన పవిత్ర దినాన్ని కేంద్ర ప్రభుత్వం బిసిల దినోత్సవంగా జరపాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.శుక్రవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ తన నివేదికలలో బిసిల సంక్షేమం కోసం అనేక సూచనలు, సలహాలు అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, కానీ చాలా వరకు బిసిల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బిసిల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అని, ఆయన సూచనల ఫలితంగానే నేడు బిసిలు అనుభవిస్తున్న 27 శాతం రిజర్వేషన్ అన్నారు. ఆయన ఒక న్యాయమూర్తిగా, శాసనసభ్యుడిగా, రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, భారత దేశంలోనే మొట్టమొదటి బిసి ముఖ్యమంత్రిగా బీహార్ రాష్ట్రానికి ఎన్నికై చరిత్రకెక్కారన్నారు. ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం 2001లో ఆయన పేరిట పోస్టల్ స్టాంపు ముద్రణ చేసి గౌరవించిందని గుర్తు చేశారు. అలాంటి బిసి మహనీయుడి పేరిట కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా బిసి కులాల్లో సేవలు చేసిన వివిధ కుల సంఘ నాయకులకు బిసి యోధుల పేరిట అవార్డులను అందించి సన్మానం చేయనున్నట్లు హరిప్రసాద్ తెలిపారు. ఈ నెల7వ తేదీన స్థానిక పిలింభవన్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని బిసిలందరూ పెద్ద ఎత్తున హాజరై ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, జక్కం సంపత్, జంపాల నర్సయ్య, కిన్నెర సురేష్, సింగిరాల వెంకటస్వామి, కర్రె శ్రీనివాస్, యసం శ్రీనివాస్ యాదవ్, విష్ణు, కృష్ణ యాదవ్, తులా భాస్కర్ రావు, సుందరగిరి కొమరయ్య, సంపత్ యాదవ్, గడ్డం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

## టిడిపి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మండలాల్లో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ టిడిపి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కలెక్టర్ గోపికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీశాయని, ఇంత జరిగిన ప్రభుత్వం లో చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. అధికారులు, శాసనసభ్యులు ఇప్పటివరకు నష్టపోయిన రైతులను గాని, ఆస్తులు కోల్పోయిన బాధితులను గాని పరామర్శించకపోవడం దారుణమన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, వరద వల్ల ముంపుకు గురై ఆస్తులు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం సహకారం అందించాలని, ఇల్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జిలు జంగం అంజయ్య, ఎడ్ల వెంకటయ్య, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడ పు ఆగయ్య, రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, ఐటీడీపీ కార్యనిర్వాక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సాయిల్ల రాజ మ ల్లయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి వినీత్, తె లుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు నందాల శివ, రామ డుగు మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్, సీనియర్ నాయ కులు రొడ్డ శ్రీనివాస్, రొడ్డ శ్రీధర్, హయగ్రీవ చారి, సంద బోయిన రాజేశం, లక్ష్మణరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



శంకరపట్నం, ఆగస్టు 4 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చిన ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన సాగంటి సంతోష్ ( 16) అనే ఇంటర్ విద్యార్థి గురువారం ఇంట్లో నుండి కన్నాపూర్‌లోని మేనత్త ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడు. సంతోష్ మొదటి నుండి చదువులో ఆసక్తి చూపకుండా ఉండేవాడన్నారు. ఇటీవల పదవ తరగతి పాస్ కావడంతో కరీంనగర్‌లో ఓ కళాశాలలో అతని తల్లిదండ్రులు జాయిన్ చేశారు. ఆ బాలునికి ఇష్టం లేకపోవడంతో కొన్ని రోజుల క్రితం కళాశాల నుండి టీసీ కూడా తీసుకువచ్చి, మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో చదివిస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురైనాడు. అనంతరం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వచ్చి, మేనత్త ఇంట్లో ఉరేసుకుని మరణించాడు. విషయం తెలుసుకున్న కేశవపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గోదావరిఖని ఏసీపీకి శుభాకాంక్షలు తెలిపిన కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



రామగిరి,ఆగస్టు 04 మనం న్యూస్ ః గోదావరిఖని ఏపీసీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తులా శ్రీనివాసరావుకు కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సెంటినరీకాలనీ శ్రీ కోదండరామాలయం చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చిరపరిచిడైన శ్రీనివాసరావు ఏసీపీగా బాధ్య తలు చేపట్టడం హర్షణీయమని,ఈ ప్రాంతంపై అవగాహన ఉన్న శ్రీని వాసరావు ఇప్పటికే శాంతిభద్రతల పరిరక్షణలో పేరు సంపాదించారని అదే ఒరవడడిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

## కాలుజారి పడి కార్మికుని మృతి



జమ్మికుంట, ఆగస్టు 4 (మనం న్యూస్)ః నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి కాలుజారడంతో పక్కనే ఉన్న సిమెంట్ స్తంభంపై పడి అక్కడి కక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం స్థానిక మోత్కుల గూడెం చౌరస్తా వద్ద చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కాలనీ శ్రామిక ఆటోనగర్ సొసైటీకి చెందిన ఎనుమానగండ్ల సాగర్ (38) వెల్డర్ గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగించేవాడు. శుక్రవారం సాయంత్రం మోత్కులగూడెం చౌరస్తా వద్దకు వెళ్లి టిఫిన్ చేసిన ఆయన, నడుచుకుంటూ వెళ్లే సమయంలో కాలుజారి పక్కనే ఉన్న సిమెంట్ స్తంభం పై పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గత ఏడు సంవత్సరాల క్రితం సాగర్ భార్య అనారోగ్యంతో మృతిచెందగా వృద్ధులైన తల్లిదండ్రులు, కూతురును ఆయన పోషించేవాడు. తల్లి, తండ్రి లేక పిల్లలు అనాధ లు అవడంతో వృద్ధ తల్లిదండ్రులతో పాటు బంధువులు పిల్లల రోదనలు స్థానికుల హృదయాలను కలచివేసాయి.

## జేఎన్టీయూ ప్రిన్సిపాల్‌ను సన్మానించిన పాత్రికేయులు



రామగిరి,ఆగస్టు 04 మనం న్యూస్ ః రామగిరి మండలంలోని జేఎన్టీయూహెచ్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డిని గురువారం రామగిరి మండలం పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఎంతో మంది ప్రతిభ కల్గిన విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి జేఎన్‌టీయూలో చేరుతున్నారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జ్యోతుల ప్రవీణ్‌కుమార్, చింతం కిరణ్‌కుమార్,సూత్రం శ్రీధర్,పోలు మధుకర్,ఆఫీస్ సూపర్‌డెంట్ రవికుమార్,ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి,అకౌంట్ సెక్షన్ సిహెచ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జైనుల కాలం నాటి విగ్రహాలకు రక్షణ కల్పించాలి
### నర్సింహులపల్లి గ్రామస్తులు



కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః జిల్లాలోని గంగాధర మండలం నర్సింహులపల్లి గ్రామంలో 2018 , 2020 సంవత్సరాల్లో బయటపడ్డ జైనులకాలం నాటి పార్శ్వానాథుడు, వృషభనాథుడు విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం విగ్రహాలను ఏర్పాటు చేసిన స్థలం వద్ద ఆందోళన నిర్వహించిన గ్రామస్తులు మాట్లాడుతూ విగ్రహాలు బయటపడ్డ సమయంలో అప్పటి కలెక్టర్ , ఆర్కియాలజీ శాఖ అధికారులు వచ్చి వాటిని ఇక్కడి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ పంచాయితీ ఆధీనంలో భద్రపర చాలని తెలిపినా, ఇప్పటి వరకు వాటికి సరైన భద్రత కరవైందన్నారు. ఇదే అదనుగా భావించిన కొంతమంది వ్యక్తులు వాటిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాలు సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి గ్రామ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆలయం నిర్మించి, భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాచమల్ల భాస్కర్, ఒగ్గు శ్రీనివాస్, తోట వెంకటేష్, సుంకరి వెంకటేష్, దోమకొండ మల్లేష్, రాగం మహేష్, పురుమల్ల కరుణాకర్, కంది అరవింద్, కొత్త అంజి, గుంట అనిల్, శివరాత్రి చందు, గుంట మల్లేష్, పురుమల్ల రవి, ఇరుగురాళ్ల మహేష్, బైరి శేఖర్, మంద గణేష్, తడగొండ విజయ్, దూలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డులు పంపిన ముత్తారం ప్రెస్ క్లబ్ సభ్యులు



ముత్తారం,ఆగస్టు 04 మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ముత్తారం ప్రెస్ క్లబ్ సభ్యులు సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ముత్తారంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైనదని అనేక సార్లు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను ప్రశంసించారని,ఉద్యమ నేతగా,ఆ తర్వాత ముఖ్యమంత్రిగా జర్నలిస్ట్ లకు అనేక హామీలు ఇచ్చారని,కానీ ఇప్పటివరకు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలు అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకస్మాత్తుగా అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక అర్థాంతరంగా మృత్యువాత పడుతున్నారని,మరి కొందరు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టు ఆరోగ్య పథకం జేహెచ్ఎస్ కింద అందించిన హెల్త్ కార్డులు అమలయ్యేలా వెంటనే చర్యలకు తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులను గుర్తించి జర్నలిస్టు బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(ఐజేయూ) ముత్తారం మండల అధ్యక్షుడు కొడారి మల్లేష్‌యాదవ్,కార్యదర్శి అక్కల నారాయణ,పెద్దపల్లి జిల్లా ఈసీ మెంబర్ గిరవేన రాకేష్‌యాదవ్,ప్రెస్ క్లబ్ నాయకులు,సభ్యులు అనుము వీరస్వామి, వెల్మరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కాసు తిరుపతి,మల్యాల దేవేందర్,చెలకల యుగేందర్, అనంతుల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.


మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెట్టిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076

# నిజామాబాద్

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ..

# అసెంబ్లీలో తీర్మాణం చేయాలి

### జిపి రాష్ట్ర జెఏసి కన్వీనర్ దాసు డిమాండ్




ఆర్మూర్ రూరల్. ఆగస్టు 4 (మనం న్యూస్): ఆగస్టు 4 ఆర్మూర్ పట్టణంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల వేతనాలు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి ని వెంటనే విడనాడి, తక్షణమే ఆర్టీసీ కార్మికుల మాదిరిగానే,గ్రామ పంచాయతీ ఉద్యోగ ,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,లేనిచో సఫాయి కార్మికుల కోపానికి బలి కావడం కావడం ఖాయమన్నారు. నెల రోజుల నుండి సమ్మె చేస్తుంటే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం తగదన్నారు. దేశానికే ఆదర్శమంటున్న కెసిఆర్ సఫాయి కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని, సఫాయి కార్మికులకు పెట్టిన సెల్యూట్ రాష్ట్రంలో బూటకమేనా అని ప్రశ్నించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్, వినోద్ కుమార్ నాయకత్వంలో సబ్ కమిటీ వేసిన చర్చలకు పిలువకపోవడం అర్థంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, పంచాయతీ ఉద్యోగ, కార్మికుల వేతనాలు భూమి మీదనే ఉన్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేల వేతనాలు మీరు దేశంలో ఎక్కడ లేని విధంగా పెంచుకొని, అతి తక్కువ వేతనాలతో మా కార్మికుల బతుకులును అంధకారంగా మార్చడంలో మర్మమేమిటని ఆయన అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని యధా విధంగా కొనసాగించాలని, నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు సాధ్యము కాదని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన కోరారు.టి.జె.కే.యస్. యు జిల్లా అధ్యక్షులు గుర్రపు రాజేశ్వర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఖాజా మొయినోద్దీన్, సిఐటియు ఆర్మూరు మండల అధ్యక్షులు కుతాడి ఎల్లయ్య, జేఏసీ నాయకులు సవీన్, భానుచందర్, శ్రీపాద బాలయ్య, వెంకటాపూర్ గంగారాం, నంబూరి ప్రసాద్,సదానంద్, సొప్పరి గంగాధర్, చింతలూరు సాయన్న,రాంపూర్ పోసాని, బాల్కొండ సంజీవ్, గోపి, ఐఎఫ్టియు సాయిబాబా, సిఐటియు నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కు అందజేత




ఆర్మూర్, ఆగస్టు 4 (మనం న్యూస్): స్థానిక ఐదవ వార్డుకు చెందిన దాసరి శోభకు కౌన్సిలర్ బండారి ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం లక్షా పదహారు రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మిచెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కెసిఆర్ అమలుచేస్తోన్న కళ్యాణ లక్ష్మి పథకం యావత్ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఇప్పటివరకు తమ వార్డులో వందల సంఖ్యలో సీఎం రిలీఫ్ ఫండ్ , కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఎల్ఓసిలను అందించినట్లు తెలిపారు.

## హరిత తెలంగాణాను ఆవిష్కరించాలి

### డిఆర్డిఏ పిడి చందర్ నాయక్



భీంగల్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః ప్రతి ఒక్కరు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని డిఆర్డిఎపిడి గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న హరితహారం పనులను ఆయన పర్యవేక్షించినారు. బడా భీంగల్ గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, వర్షాలు తగ్గినందున హరితహారం, ఉపాధి హామీ లేబర్ ను పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓ గంగ మోహన్, ఏపీఓ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక గర్జనకు తరలిన బీడీ కార్మికులు




బోధన్, ఆగస్టు 4 (మనం న్యూస్): డిమాండ్ల సాధన కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న కార్మిక గర్జనకు బోధన్ నుండి బీడీ కార్మికులు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్, నాయకులు ఏ వెంకటి, ఆర్ ఎల్లయ్య, శ్రీను, సాయిలు, భీమయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మహారాష్ట్రకు ఈవిఎంల తరలింపు



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (మనం న్యూస్)ః రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ శుక్రవారం మహారాష్ట్రకు తరలించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలక్షన్ కమిషన్ సూచనలతో మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లాకు ఈవీఎంలను పంపించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్వయంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి యాదిరెడ్డిలు ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. 238 బ్యాలెట్ యూనిట్లు, 238 కంట్రోల్ యూనిట్లు, 71 వీ.వీ ప్యాట్ లను నాందేడ్ నుండి హాజరైన అధికారులకు అప్పగించారు. గత ఎన్నికలలో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రస్తుతం నాందేడ్ కు తరలించగా, నిజామాబాద్ జిల్లాకు ఇటీవలే ఇతర ప్రాంతాల నుండి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీ.వీ ప్యాట్లు కేటాయించడం జరిగింది. వీటి పనితీరుకు సంబంధించి ప్రాథమిక పరిశీలన కూడా పూర్తయ్యిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



ఆర్మూర్ ఆగస్టు 4 (మనం న్యూస్): మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సావెల్ గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాల పరిధిలో తల్లి పాల వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాల విశిష్టతను వివరించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, పిల్లలకు పాలందించే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఏసీడీపీఓ జ్యోతి, సూపర్వైజర్ అనురాధ, హెల్త్ సూపర్వైజర్, గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఆశ, ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## బ్లేడ్ ట్రాక్టర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



ఆర్మూర్ రూరల్, ఆగస్టు 4 (మనం న్యూస్):స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన బ్లేడ్ ట్రాక్టర్ ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్స్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెయూకు చేరిన టిఎస్ పొలిటికల్ జాక్ బృందం

డిచ్‌పల్లి, ఆగస్టు 4 (మనం న్యూస్): తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ బృందం శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీకి చేరుకుంది. క్షేత్ర సాయి పర్యటన లో భాగంగా ఉత్తర తెలంగాణలో ఉన్న కేయూ, శాతవాహన యూనివర్సిటీ పర్యటన ముగించుకొని మూడవరోజు తెలంగాణ యూనివర్సిటీ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా బృందంలోని సభ్యులు యూనివర్సిటీ విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో వివిధ అంశాలపైన చర్చించారు. యూనివర్సిటీ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో యూనివర్సిటీ విద్యార్థులు ఎన్నికల్లో భాగస్వామ్యం కావాలని, ఓటు ప్రాధాన్యతను ప్రతి గ్రామానికి చేరవేయాలని సూచించారు. టిఎస్‌పి జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహం మాట్లాడుతూ ఇక్కడ చర్చించిన ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టి అమలయ్యేంత వరకు విద్యార్థుల పక్షాన ఉస్మానియా యూనివర్సిటీ పెద్ద అన్న లాగా ఉంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అనిల్ మాట్లాడుతూ ముఖ్యంగా ఉన్నత విద్యపైన అభిప్రాయాలను వారి సమస్యల గూర్చి వారి రక్షణ సంబందించిన అంశాలను లేవనేత్తారు.

స్టేట్ జనరల్ సెక్రెటరీ బోడ వంశి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు చర్చను సమన్వయం చేస్తూ ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్యం, ప్రజల శక్తిని, రాజకీయాల్లో అవినీతికి తావులేని ప్రభుత్వాల



ఏర్పాటులో యూనివర్సిటీ విద్యార్థులే కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జేఏసీ చైర్మన్లు, వివిధ సంఘాల విద్యార్థి నేతలు సాయివర్మ , సాయి కుమార్, నందు, మునిగంటి సంజయ్, రీసర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పర్యటించిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి



బోధన్ ఆగస్టు 04, (మనం న్యూస్) : టిపిసిసి కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శుక్రవారం బోధన్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఏడపల్లి మండలం, ఆచన్ పల్లి, రాకాసిపేట్ , పోస్ట్ ఆఫీస్, సాలూర మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. రెంజల్ గ్రామంలో గంగా మాత రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కిసాన్ సెల్ ఆధ్వర్యంలో గత 38 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. రెంజల్ మండలం సాటాపూర్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బోధన్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు మరియు గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలోసుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ఇంటింటికి వివరించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు .



## కృతిక తల్లిదండ్రులను పరామర్శించిన మేయర్ సునీల్‌రావు

**బాధితులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించిన మేయర్**

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్)ః శ్రీహరినగర్ లో గత నెల 27న అదృశ్యమై మృతి చెందిన బాలిక కృతిక(3) తల్లిదండ్రులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పరామర్శించారు. చిన్నారి మృతి చెందిన తీరుపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంత కాలం క్రితం మధ్యప్రదేశ్ నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చి శ్రీహరినగర్‌లో జీవనం కొనసాగిస్తున్న చిన్నారి తల్లిదండ్రులు యశ్వంత్ రావు, సబితలను టూ టౌన్ పోలీస్ అధికారులతో శుక్రవారం మేయర్ యాదగిరి సునీల్ రావు స్వయంగా కలిసి పరామర్షించారు. చిన్నారి అదృశ్యమై మృతి చెందిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు సొంతంగా 50 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కచ్చు రవి, టూ టౌన్ సీఐ రాంచందర్ రావు, బీఆర్‌ఎస్ నాయకులు కర్రె అనిల్, స్తానికులు మనోహర్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18 వరకు మద్యం దుకాణాల టెండర్ల గడువు

**జిల్లా మద్యనిషేధ, అబ్కారీ అధికారి శ్రీనివాసరావు**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లాలో 2023- 25 సంవత్సరాలకు గాను నిర్వహించనున్న మద్యం దుకాణాల నిర్వహణకు శుక్రవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు టెండర్లు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా మద్యనిషేధ, అబ్కారీ అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ లోని అర్బన్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ అర్బన్ స్టేషన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 94 షాపులకు గాను కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలో 21 షాపులు, రూరల్ స్టేషన్ పరిధిలో 26షాపులు, తిమ్మాపూర్ స్టేషన్ పరిధిలో 14 షాపులు, హుజూరాబాద్ స్టేషన్ పరిధిలో 17, జమ్మికుంట స్టేషన్ పరిధిలో 16 షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 3 స్లాబులుగా 65 లక్షలు, 55 లక్షలు, 50 లక్షలుగా నిర్ణయించబడ్డాయని, జిల్లాలోని 94 షాపులకు గాను 17 గౌడ సామాజిక వర్గం, 9 షాపులు ఎస్సీలకు రిజర్వ్ చేయనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధిచి కుల ధ్రువీకరణ పత్రం సర్టిఫికెట్ జత చేసి లేదంటే అండర్ టేకింగ్ సమర్పించాలని సూచించారు. ఈ షాపులకు 21వ తేదీన కలెక్టర్ అధ్వర్యంలో డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు. డ్రా లో ఎంపికైన దరఖాస్తుదారులు ఈ నెల 22వ తేదీ లోగా మొదటి ఇన్‌స్టాల్ మెంట్ అమౌంట్ చెల్లించాలని సూచించారు. ఆసక్తి గల వారు రెండు లక్షల రూపాయల విలువైన డిమాండ్ డ్రాఫ్ట్, మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్స్ ఎక్సైజ్ సూరింటెండెంట్ తాతాజీ, సిఐ లు ఇంద్రప్రసాద్, నాగేశ్వర్ రావు, తిరుమలత, అక్బర్ హుస్సేన్, దుర్గాభవాని, ఎస్సైలు, రూప, స్వప్న, కబీర్, శ్రీనివాస్, శ్రీకాంత్, సింధు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

ముత్తారం,ఆగస్టు 04 మనం న్యూస్ ః ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇసుక మేట వేసిన పొలాల్లో ఆయిల్ ఫామ్ పంట వేయడం వల్ల ఇసుక మేట తీసే కర్చు తగ్గుతుందన్నారు. అలాగే ఆయిల్ ఫామ్ వరదలకు,వడగండ్లు తట్టుకుని నిలబడి ఉంటుంది అని అన్నారు. 6 సంవత్సరం ల తర్వాత ఎకరానికి లక్ష్య రూపాయల ఆదాయం వస్తుది అని అన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో చీడపీడల సమస్య తక్కువ అని తెలిపారు. తిరుమల ఆయిల్ ఫామ్ అధికారులు మాట్లాడుతూ ఆసక్తిగల రైతులను బస్‌లో ఖమ్మంకు తీసుకువెళ్ళి,నేరుగా ఆయిల్ ఫామ్ పంటను చూసీ ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి అయ్యేలా చేస్తాం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పోతిరెడ్డి కిషన్‌రెడ్డి 10 ఎకరాలకు,సర్పంచ్ భాక్కరావు 2 ఎకరాలకు,మొత్తంగా రైతులు 20 ఎకరాలకు డీడీ చెల్లించారు. ఈ సదస్సులో మంథని ఏడిఏ మురళి, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,సర్పంచ్ బక్కరావు,ఎంపీటీసీ కిషన్‌రెడ్డి, ఉద్యానవన అధికారి శ్రీకాంత్,ఏఈవో శ్రీలేఖ,కన్వీనర్లు రాజిరెడ్డి, పాపారావు,రైతులు పాల్గొన్నారు.

